బండారు బాల్‌రెడ్డినగర్‌లో..

నిరుపయోగంగా నాలుగు అంతస్తుల భవనం


ముప్పై లక్షలు వెచ్చించి నిర్మించిన పాఠశాల భవనం

- 20 ఏళ్ల కిందట నిర్మాణం
- ఉమ్మడి రాష్ట్రంలో రూ. 30 లక్షల నిధులు కేటాయింపు

బంజారాహిల్స్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ బండారు బాల్‌రెడ్డినగర్‌లో 20 సంవత్సరాల కిందట పాఠశాల భవనం కోసం రూ.30 లక్షలు ఖర్చు చేశారు. కేవలం ఎనిమిది నెలల్లో పనులు పూర్తి చేసి నిరుపయోగంగా వదిలేశారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ భవనం మందుబాబులకు, సంఘ విద్రోహ శక్తులకు అడ్డాగా మారింది. చీకటి పడగానే ఇందులో జరిగే కార్యకలాపాలతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు.

సర్వశిక్ష అభియాన్ నిధులతో..

బండారు బాల్‌రెడ్డినగర్, వినాయకనగర్ బస్తీలు కలిసే ఉంటాయి. ఇక్కడ విద్యార్థుల కోసం వినాయక నగర్‌లో ఓ పాఠశాల ఉంది. దాదాపు మూడు వందల మంది విద్యార్థులు ఉన్నారు. 2013లో సర్వశిక్ష అభియాన్ కింద స్కూల్ భవనం నిర్మించేందుకు నిధులు అప్పటి మంత్రి దానం నాగేందర్ వద్ద మిగిలిపోయాయి. నిధులు వెనక్కి వెళ్తే తిరిగి రావని స్కూల్ భవనం కోసం స్థలం అన్వేషించారు. బండారు బాల్‌రెడ్డినగర్‌లో 250 గజాల ఖాళీ స్థలం ఉండడంతో అందులో భవనం నిర్మించాలని నిర్ణయించారు. విద్యాశాఖ పాఠశాల అవసరం లేదని స్పష్టం చేసింది. ఇది వినిపించుకోకుండా అప్పటి పాలకులు రూ.30 లక్షల నిధులు మంజూరు చేసి పనులను గుత్తేదారుకు అప్పగించారు. ఎనిమిది నెలల్లోనే నాలుగు అంతస్తుల భవన నిర్మాణం పూర్తయింది. ఇందులో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని పాలకులు ప్రకటించారు. ఇంతలో రాష్ట్ర విభజన జరగడం, ఎన్నికలు రావడంతో ఈ భవనం గురించి నేతలు మరిచిపోయారు.

మందుబాబులకు అడ్డాగా..


గదుల్లో అపరిశుభ్ర వాతావరణం

భవనం గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో రాత్రి కాగానే మందుబాబులు భవనంలోకి వచ్చి చేరుతున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు పీకల దాకా తాగి అక్కడే తూలి పడిపోతున్నారు. కొంతమంది బస్తీకి చెందిన పిల్లలు మరుగుదొడ్ల కింద భవనంలో గదులను ఉపయోగించుకుంటున్నారు. దీంతో భవనం చుట్టుపక్కల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ముక్కుపుటాలదిరే దుర్వాసన వ్యాప్తి చెందుతోంది. ఈ భవనంలో పాఠశాల లేదా ఆస్పత్రిని నెలకొల్పాలని స్థానికులు మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఫిలింనగర్‌లో సరైన ప్రభుత్వ ఆస్పత్రి లేకపోవడంతో ఇక్కడ ఏర్పాటు చేస్తే పేదలకు మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మరి అధికారులు, పాలకులు ఈ భవనం విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

రాత్రి బయటకు రావాలంటే భయం



రాత్రి కాగానే భవనంలోకి పోకిరీలు చేరి అల్లరి చేస్తున్నారు. మద్యం తాగి ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే కొట్టడానికి మీదకి వస్తున్నారు. రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయమేస్తుంది. **రమ, స్థానికురాలు**

ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి



లక్షల రూపాయలు వెచ్చించి భవనం నిర్మించారు. ఇప్పుడు ఖాళీగా వదిలేశారు. పేదల కోసం ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. చిన్న రోగం వచ్చినా ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లాల్సి వస్తుంది. ఈ భవనం బాగు చేసి ఆరోగ్యం కేంద్రం పెట్టడం వల్ల మా బస్తీతో పాటు మిగతా వారికి ఉపయోగకరంగా ఉంటుంది. **నీలవేణి, స్థానికురాలు**

వినాయకరావునగర్ పాఠశాలను తరలించాలి



వినాయకరావునగర్‌లో ఉన్న పాఠశాల ప్రస్తుతం పిల్లలకు కొంత ఇరుకుగా ఉంది. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఆ పాఠశాలను కొత్త భవనంలోకి తరలిస్తే బాగుంటుంది. విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులోకి వస్తాయి. విద్యా శాఖ కలగజేసుకొని భవనం స్వాధీనం చేసుకోవాలి. **కె.రాజు, స్థానికుడు**

ప్రజలకు ఉపయోగపడేలా చూడాలి

భవనం బాగు చేసి ప్రజలకు ఉపయోగపడేలా ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. ముప్పై లక్షలు వెచ్చించి ఖాళీ గా వదిలేశారు. భవనంలో గదులు విశాలంగా ఉన్నాయి. ఆస్పత్రి లేదా పాఠశాలకు అనుకూలంగా ఉంటుంది. దీనిపై పాలకులు కలగజేసుకోవాలి. లేదంటే భవనం ఎందుకు పనికిరాకుండా పోతుంది. **మధు, స్థానికుడు**



నిమ్స్‌లో ఇందిరమ్మ క్యాంటీన్

నిమ్స్‌లో ఇందిరమ్మ క్యాంటీన్

- ప్రారంభించేందుకు ఏర్పాట్లు

నిమ్స్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): పేద రోగులకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించేందుకు నిమ్స్ ఆస్పత్రిలో ఇందిరమ్మ క్యాంటీన్‌ను సిద్ధం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ క్యాంటీన్‌ను నిమ్స్ ఆస్పత్రి ప్రధాన గేటుకు కుడివైపున ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 7గంటల నుంచి 9.30 వరకు చిరుధాన్యాలతో తయారు చేసిన బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం 12 నుంచి 2.30గంటల వరకు భోజనం అందుబాటులో ఉంటుంది. ఈ క్యాంటీన్‌ను త్వరగా ప్రారంభిస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చిన తమకు కొంత ఆర్థిక భారం తప్పుతుందని రోగులు, వారి సహాయకులు అంటున్నారు.

స్థానికసంస్థల ఎన్నికల్లో

ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తి వేయాలి

పంజాగుట్ట, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానికసంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తి వేయాలని బహుజన రాజ్యం పార్టీ పూలే అంబేడ్కర్ జాతీయ అధ్యక్షుడు లాలూనాయక్ రమావత్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తమ పార్టీ ఆధ్వర్యంలో 2014లో రిజర్వేషన్లపై ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్షలు చేపట్టినట్టు తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇద్దరు అదృశ్యం

బోరబండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ సైతం కాలనీకి చెందిన సలీం బిన్ అబ్దుల్లా(58) గత నెల 29న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తరచూ బయటకు వెళ్లి తిరిగి వచ్చే అతడు ఇంటికి రాకపోవడంతో కుమారుడు వజాహత్ బిన్ సలీం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రభుత్వ మానసిక చికిత్సాలయం నుంచి..


రమేశ్

పెద్దపల్లి జిల్లా ముర్మూరు గ్రామానికి చెందిన యడండ్ల రమేశ్(49) 20 ఏళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. గోదావరిఖని మానసిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా పూర్తిగా నయం కాకపోవడంతో భార్య వై.లలిత గత నెల 15న ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో చేర్పించింది. 22న ఆస్పత్రి ప్రాంగణంలోని చెట్టు కింద కూర్చున్న రమేశ్‌ను ఆస్పత్రి లోపలికి రావాలని చెప్పిన భార్యను రాళ్లతో కొట్టి బయటకు వెళ్లిపోయాడు. దీంతో ఆమె బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆదర్శం రతన్‌టాటా


బహుమతి ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ పురుషోత్తమ్ తదితరులు

బర్కత్‌పుర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): భారత పారిశ్రామిక రంగంతో పాటు ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ నావేల్ టాటా ఆదర్శంగా నిలిచారని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తమ్ పేర్కొన్నారు. గురువారం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రతన్ నావేల్ టాటా ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యం నిర్మించిన రతన్‌టాటా మహా దార్శనికుడని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఎ.పాట్రిక్ మాట్లాడుతూ రతన్‌టాటా పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అమెరికా నుంచి సందేశం పంపి రతన్‌టాటా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.విజయరాణి, సమన్వయకర్త బాలకిషన్, కామర్స్ హెచ్‌వోడీ మహిత దావాలా, సిటిజన్స్ కౌన్సిల్ చీఫ్ కో-ఆర్డినేటర్ మహ్మద్ అక్తర్‌షరీఫ్, డాక్టర్ శ్రీకలకుమారి, ఫాతిమా, కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

కంపు.. కంపు



- క్యాన్సర్ ఆస్పత్రి వెనక రోడ్డులో చెత్తకుప్పలు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు

బంజారాహిల్స్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డునెంబర్.10లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వెనక రోడ్డులో చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించడంలో పారిశుధ్య సిబ్బంది రోజుల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో దుర్గంధం తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. వర్షం పడినప్పుడు చెత్తంతా రోడ్డుపై చిందరవందరగా చెదిరిపోతోంది. కొంతమంది నేరుగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలిసి ఫిర్యాదు చేయడంతో సంబంధిత ఏఎంహెచ్‌ఓపై మండిపడినట్టు తెలిసింది. వెంటనే నందినగర్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించినట్టు సమాచారం.

ఫిలింనగర్ అపోలో ఆస్పత్రుల దిగువన కూడా చెత్తకుప్పలు విపరీతంగా పెరిగిపోయాయి. కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల నేపథ్యంలో వీటిని తొలగిస్తారా? లేదా? వేచి చూడాల్సిందే.


నందినగర్‌లో చెత్తకుప్పలు

రెండు నెలల నుంచి వెలగని వీధిదీపాలు

- రాజ్‌నగర్‌లో అంధకారం
- చేతివాటం ప్రదర్శిస్తున్న దొంగలు

ఖైరతాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ రాజ్‌నగర్‌లోని ఆరు వీధుల్లో చాలా వరకు వీధిదీపాలు రెండు నెలల నుంచి వెలగడం లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై గుంతలు పడగా ద్విచక్ర వాహనదారులు కొందరు పడిపోయి గాయాలపాలవుతున్నారు. దీంతో పాటు వీధిదీపాలు వెలగకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటికే రాజ్‌నగర్‌లో మూడు దొంగతనాలు జరిగాయి. రెండు ఇళ్లలో బంగారు ఆభరణాలు చోరీకి గురి కాగా, మరో ఇంట్లో చోరీకి విఫలయత్నం చేసి ఏమీ దొరకకపోవడంతో వెళ్లిపోయారని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయమై పోలీసులకు బాధితుల ద్వారా ఫిర్యాదులు అందాయి. వీధి దీపాలు రావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని రాజ్‌నగర్ వాసులు ఆరోపిస్తున్నారు. రాజ్‌నగర్ దుర్గామాత ఆలయం వద్ద ఉన్న హైమాస్ట్ దీపాలు సైతం వెలగకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రాజ్‌నగర్ కమ్యూనిటీ హాల్ వీధి, వెంకయ్య యాదవ్ వీధి, సేవియర్ పాఠశాల వీధుల్లో వీధిదీపాలు వెలగడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వీధిలైట్లు వెలిగేలా చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


రాజ్‌నగర్‌లోని ఓ వీధిలో వెలగని వీధిదీపం


మారుతీనగర్-రాజ్‌నగర్ నాలా వద్ద రాకపోకలకు ఇబ్బందికరంగా చీకటి

బీఆర్ఎస్ అభ్యర్థి కుమార్తెల ప్రచారం

వెంగళరావునగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బస్తీలు, కాలనీలు అనే తేడా లేకుండా తమ తండ్రి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయన కుమార్తెలు మాగంటి అక్షర, మాగంటి దిశిర అన్నారు. ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న తల్లి మాగంటి సునీతగోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం వెంగళరావునగర్ డివిజన్ జవహర్ నగర్ బస్తీలో ఇంటింటికీ తిరుగుతూ వారు ప్రచారం చేశారు. స్థానికులను కలుస్తూ తల్లికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తమ తండ్రిలాగే అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


జవహర్‌నగర్ బస్తీలో ప్రచారం చేస్తున్న మాగంటి అక్షర, దిశిర

అనుమతి లేకుండా జాబ్‌మేళా.. నిర్వాహకులపై కేసు

- భోజనం, వాహనం సీజ్

యూసు్ఫగూడ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి అనుమతి లేకుండా జాబ్‌మేళా నిర్వహించిన వారిపై కేసు నమోదైంది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫెడరేషన్ నిర్వహకులు విద్యాసాగర్, మందన్‌లాల్‌లు మహమూద్ ఫంక్షన్ హాల్‌లో జాబ్‌మేళా నిర్వహించారు. మధ్యాహ్నం తీసుకువచ్చిన భోజన ప్యాకెట్‌లపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ ఫొటో ముద్రించి ఉంది. జాబ్‌మేళాకు హాజరైన కొంతమంది పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఫంక్షన్ హాల్‌కు వచ్చి పరిశీలించి భోజనాన్ని స్వాధీనం చేసుకున్నారు. భోజనం తీసుకువచ్చిన వాహనాన్ని సీజ్ చేశారు.

42శాతం రిజర్వేషన్ల అమలుకు అన్ని పార్టీలు మోసం

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

రాంనగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ గురువారం విద్యానగర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79 ఏళ్లుగా బీసీలను అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. తాజాగా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు జరగాలంటే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఆమరణ నిరహారదీక్ష చేపట్టాలన్నారు. గతంలో తమిళనాడు సీఎం కూడా దీక్ష చేశారని గుర్తుచేశారు. డిమాండ్ల సాధన కోసం ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, వంశీకృష్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బస్తీబాటతో సంస్థ అంతర్గత సామర్థ్యం మెరుగు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బస్తీబాట కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడం వల్ల క్షేత్రస్థాయిలోని డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లో ఉన్న చిన్న, చిన్న లోపాలు తెలుస్తాయని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గురువారం, మెహదీపట్నం డివిజన్‌లో విద్యుత్ అధికారులు నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్, సంతోష్‌నగర్, రేతిబౌలి ప్రాంతాల్లో కాలినడకన తిరుగుతూ విద్యుత్ నెట్‌వర్క్‌ను తనిఖీ చేశారు. పలు ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న ఓవర్ హెడ్ కండెక్టర్ల స్థానంలో ఎయిర్ బంచ్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని, లోడ్ గ్రోత్ ఉన్న ప్రాంతాల్లో అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు, మెట్రోజోన్ ఈఈ ప్రభాకర్, సెంట్రల్ సర్కిల్ డీఈ వెంకన్న, సుధీర్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రైలు టెర్మినల్ మార్పులతో ఇబ్బందులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రైలు టెర్మినల్ మార్పుల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని రైలు ప్రయాణికుల అసోసియేషన్ అధ్యక్షుడు నూర్ అలీ తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల కారణంగా రైళ్ల టెర్మినల్ మార్పులు చేశారని, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌కు వెళ్లడానికి ప్రయాణికులు మల్కాజిగిరి నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్ నుంచి కాచిగూడకు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు కాచిగూడ నుంచి కాకుండా చర్లపల్లి నుంచి కర్నూల్‌కు నడపాలని రైల్వే జీఎంను కోరారు. చర్లపల్లి నుంచి నాందేడ్‌కు వందేభారత్‌ను సికింద్రాబాద్ నుంచి నడపడం హర్షనీయమని పేర్కొన్నారు.

బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాంకు నివాళి

మన్సూరాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం వర్ధంతిని ఆ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వేముగంటి సంపత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్ విచ్చేసి కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కాటేపాక రమేష్, బండారి రవికుమార్, గువ్వల సాయిరామకృష్ణ ముదిరాజ్, మంత్రి జగన్, జెమిని శ్రీనివాస్‌కురుమ, కుమార్, జల్లేపల్లి శశికుమార్, నల్ల నాగరాజు, ఎండీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎర్రగడ్డ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ నీలిమ ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో గర్భిణులు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా నీలిమ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమశ్రీనివాస్ మాట్లాడుతూ నొప్పులు లేని ప్రసవం సదుపాయాన్ని అందించేందుకు 24 గంటలు తమ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. గర్భిణులకు చేయూతనిచ్చేందుకు ప్రతీ నెల 9వ తేదీన 'నీలిమ-9' పేరుతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రసవానికి ముందు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, బిడ్డ ఎదుగుదలకు ఎటువంటి ఆహారం తీసుకోవాలని వైద్యులు వివరించారు. అనంతరం గర్భిణులకు ఉచిత భోజనం అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

ఎర్రగడ్డ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం అని మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయరాల అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం ఆస్పత్రి నుంచి ఎర్రగడ్డ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక రోగులకు ప్రత్యేక సంరక్షణ అవసరమన్నారు. సంక్షోభాలు, విపత్తులు మానసిక శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగలక్ష్మి, రాజీవ, శృతి అగ్నిహోత్రి, ప్రణవిరెడ్డి, ఉమేష్, వెంకటసుబ్బయ్య, ఫరాన్, నిఖిత, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

సత్తాచాటిన బచ్‌పన్ పాఠశాల విద్యార్థులు

అమీర్‌పేట, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు జాతీయస్థాయిలో నిర్వహించిన అకాడమిక్ హైట్స్ పాఠశాల 12వ వార్షికోత్సవ మెగా కాంపిటీషన్ పోటీలో కూకట్‌పల్లి రామయ్యనగర్ బచ్‌పన్ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. రోబోటిక్స్, అకాడమిక్, స్పోర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ పోటీలలో బచ్‌పన్ పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొనగా, 30 మంది గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడళ్లు సాధించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెజ్లింగ్ చాంపియన్ భజరంగ్ పున్యా విద్యార్థులకు పతకాలను అందజేసి అభినందించారు. విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి గురువారం అభినందించారు.


ఫలక్‌నుమా కాళీమాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) కాంగర్ కర్మచారి కాంగ్రెస్(కేకేసీ) జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి తదితరులు
- వెంగళరావునగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి)



ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ నిర్మల రాజారాంకు పెన్షనర్ల సమస్యలు వివరిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

రైల్వే పెన్షనర్లకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

చిలకలగూడ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పెన్షనర్లకు మెరుగైన వైద్యసేవలు, మందులు అందజేయాలని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సికింద్రాబాద్, రైల్ నిలయంలో ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ నిర్మల రాజారాంని కలిసి వినతి పత్రం అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రస్తుతం నెలకు సరిపడా మందులు అందజేస్తున్నారని, రైల్వే బోర్డు ఆదేశాల మేరకు మూడు నెలలకి సరిపడా మందులు అందజేయాలని కోరారు. నిపుణులైన డాక్టర్ల సేవలు మెయిన్ బిల్డింగ్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్‌జోనల్ కార్యదర్శి పి.యుగంధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర రావు తదితరులు పాల్గొన్నారు.



బీసీఎంఈ శిక్షణలో పాల్గొన్న గాంధీ ఆస్పత్రి వైద్యులు

గాంధీలో ముగిసిన బీసీఎంఈ శిక్షణ

అడ్డగుట్ట, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): గాంధీ మెడికల్ కాలేజీలో మూడు రోజుల పాటు జరిగిన బీసీఎంఈ శిక్షణ గురువారం ముగిసింది. చివరి రోజు మెడికల్ విద్యా ప్రమాణాలపై వైద్యులు చర్చించారు. 25 మెడికల్ కాలేజీల నుంచి ప్రిన్సిపాల్స్ సూపరింటెండెంట్లతో పాటు ఎంఈయూ, సీసీ సభ్యులు పాల్గొన్నారు. మెడికల్ కాలేజీ ఆవరణలో శిక్షణ తీసుకున్న ప్రిన్సిపాల్స్ సూపరింటెండెంట్లకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు, రీజినల్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ మాదాల కిరణ్, డాక్టర్ సుబోధ్ కుమార్, సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాల్స్ వైద్యులు తిరుపతిరావు అనిల్, జుబేయిర్, సృజన, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

రైలు టెర్మినల్ మార్పులతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు: నూర్ అలీ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రైలు టెర్మినల్ మార్పుల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని రైలు ప్రయాణికుల అసోసియేషన్ అధ్యక్షుడు నూర్ అలీ తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల కారణంగా రైళ్ల టెర్మినల్‌లను మార్పులు చేశారని, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌కు వెళ్ళడానికి ప్రయాణికులు మల్కాజిగిరి నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్ నుంచి కాచిగూడకు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు కాచిగూడ నుంచి గాకుండా చర్లపల్లి నుంచి కర్నూల్‌కు నడపాలని రైల్వే జీఎంను ఆయన కోరారు. చర్లపల్లి నుంచి నాందేడ్‌కు వందేభారత్‌ను సికింద్రాబాద్ నుంచి నడపడం హర్షనీయమని అన్నారు.



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ కులస్థులు, నాయకులు

12న 'ముదిరాజ్' ఆలయ్ బలయ్

బౌద్ధనగర్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): ఈనెల 12న నామాలగుండు బీఎన్ఆర్‌గార్డెన్‌లో సికింద్రాబాద్ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముదిరాజ్ కులస్థుల ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అమ్మగారి యాదగిరి ముదిరాజ్ కోరారు. గురువారం నామాలగుండులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో యాదగిరి ముదిరాజ్ మాట్లాడారు. ముదిరాజ్ బంధువులు ఆలయ్ బలయ్ కార్యక్రమంలో పార్టీలకతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని ముదిరాజ్ కులస్థుల ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొటారని తెలిపారు. ఈ సమావేశంలో ఫౌండర్ చైర్మన్ సంజీవిముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సతీష్‌రాజ్, బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కన్వీనర్ కనకట్ల హరి, నాయకులు ఆకారం రమేష్, అశోక్, సురేష్, హన్మంతు, నీలం శ్రీనివాస్, లలిత, సుజాత, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయండి: యుగంధర్

చిలకలగూడ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, రైల్ నిలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం లంచ్ అవర్‌లో నిర్వహించనున్న ధర్నాలో భారీ సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి పి.యుగంధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల 8వ వేతన సంఘం ప్రక్రియ వేగవంతం చేయాలని, పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు ఉపసంహరించుకోవాలని, 18నెలల కరువు భత్యం బకాయిలు విడుదల, రైల్వే పెన్షనర్లకి మెరుగైన వైద్య సేవలు, సీనియర్ సిటిజన్లకి రైలు ప్రయాణలో రాయితీలు అందజేయాలనే డిమాండ్‌లతో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతీ ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



మహిళను జ్ఞాపికతో సత్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్సీ మల్కా. కొమరయ్య

తార్నాక, అక్టోబర్ 9 (ఆంధ్ర జ్యోతి): రాజకీయ నాయకులు రాజకీయాలు మాత్రమే కాదు సేవా భావాన్ని అలవర్చుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని 15 రోజులుగా బీజేపీ నాయకులు సేవా పక్షం పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సేవా పక్షం (సేవా పక్వాడ) ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రామచందర్ రావు, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సమాజానికి వివిధ రంగాలలో సేవలు చేసిన పలువురు విశిష్ట వ్యక్తులతో పాటు, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సేవా భావాన్ని అలవర్చడం కోసం 15 రోజుల పాటు సేవా పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. యువత గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను చదివి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని హితువు పలికారు.

పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని — బీఆర్ఎస్ చలో బస్ భవన్

రేతిఫైల్ బస్టాండ్ నుంచి బస్సులో ప్రయాణించి నిరసన తెలిపిన కేటీఆర్, తలసాని, పద్మారావు



రేతిఫైల్ బస్‌స్టేషన్ నుంచి బస్సులో వెళ్తున్న కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చలో బస్ భవన్ చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కలిసి గురువారం ఉదయం సికింద్రాబాద్ రేతిఫైల్ బస్ స్టేషన్‌కు కారులలో చేరుకొని 2వ నెంబర్ బస్సు ఎక్కి బస్ భవన్‌కు వెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం డౌన్ డౌన్ అంటు నినాదాలు చేస్తూ బస్సు ముందు నడిచారు. చలో బస్ భవన్ పిలుపు మేరకు రేతిఫైల్ బస్ స్టేషన్‌లో ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళనకు దిగితే తరలించేలా భారీగా పోలీసు సిబ్బందితో పాటు వాహనాలను సిద్ధంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో మన్నె క్రిశాంక్, గజ్జెల నాగేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు నర్సింహా ముదిరాజ్, దాసరి కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మారేడుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుగౌడ్‌తో మాట్లాడుతున్న కేటీఆర్

తలసాని క్యాంపు కార్యాలయం వద్ద హైడ్రామా

మారేడుపల్లి, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): మారేడ్‌పల్లిలోని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ క్యాంపు కార్యాలయం వద్ద కొద్దిసేపు హైడ్రామా చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో నగరంలోని ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేరుకొన్న విషయం తెలుసుకొన్న మారేడ్‌పల్లి పోలీసులు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకొన్నారు. హౌస్ అరెస్టుకు ఉన్నతాధికారులు ఆదేశించారని సీఐ వెంకటేశ్ తలసానికి వివరించారు. దీనికి తలసాని బదులిస్తూ తాము ఎలాంటి ఆందోళన కార్యక్రమాలను చేయడంలేదని, బస్‌లో బస్ భవన్‌కు వెళ్తున్నామని వివరించారు. అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్, జి.నివేదిత, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నగేశ్, ముఖ్యనేతలు క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. అనంతరం బస్ భవన్‌కు క్యాంపు కార్యాలయం నుంచి గురువారం ఉదయం వాహనాలలో తరలివెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ కార్యకర్తలు, నాయకులతో కలిసి వెళ్లారు. నేతలు సాయికిరణ్ యాదవ్, టి.రామేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ క్యాంపు కార్యాలయం ముందు పోలీసుల భారీ బందోబస్తు

బౌద్ధనగర్‌లో కార్పొరేటర్ కందిశైలజ హౌస్ అరెస్ట్

బౌద్ధనగర్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): బస్సు చార్జీల పెంపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చలో బస్‌భవన్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం బౌద్ధనగర్‌లో కార్పొరేటర్ కందిశైలజను వారాసిగూడ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి, తదితరులు కార్పొరేటర్‌ను ఇంటి నుంచి బయట రాకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు భారంగా మారిన బస్‌చార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, బెజ్జంకి రాజేశ్, పాకసాయి తదితరులు పాల్గొన్నారు.



బౌద్ధనగర్‌లో కార్పొరేటర్ కంది శైలజను హౌస్ అరెస్ట్ చేసిన వారాసిగూడ పోలీసులు

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



జ్యోతిప్రజ్వలన చేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎల్‌వీ సుబ్రమణ్యం, ట్రస్ట్ ప్రతినిధులు

పద్మారావునగర్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ శాఖ వారి సౌజన్యంతో పద్మారావునగర్ స్కందగిరి శ్రీ సుబ్రమన్యస్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా 25వ తెలంగాణ వేద విద్వన్మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజైన గురువారం సాయంత్రం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన దేశం ఎంతో ప్రాచీనమైనదని మన పురాణాలు, వేదాలలో ఎంతో జ్ఞాన సంపద ఉన్నదని, దానిని మనం గ్రహించాల్సిన అవసరం ఉందని అన్నారు. వేదాల ద్వారా విజ్ఞాన సముపార్జన చేయవచ్చని వివరించారు. చిన్న తనం నుంచే వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో గొప్ప భవిష్యత్ ఉన్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వేదోద్ధరణ కోసం నిర్వహిస్తున్నందుకు ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను గవర్నర్ అభినందించారు. అనంతరం రజతోత్సవ విశేష సంచికను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తూములూరి సాయినాథ శర్మ, ప్రధాన కార్యదర్శి పసుమర్తి బ్రహ్మానంద శర్మ, రజతోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి చింతపల్లి సుబ్రహ్మణ్యం, ఆలయ ట్రస్టీ కృష్ణన్ రాజమణి, వేద పండితులు, వేద విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతి ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ పురుషోత్తమ్ తదితరులు

ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆదర్శం రతన్‌టాటా

బర్కత్‌పుర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): భారత పారిశ్రామిక రంగంతో పాటు ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ నావెల్ టాటా ఆదర్శంగా నిలిచారని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తమ్ పేర్కొన్నారు. గురువారం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రతన్ నావేల్ టాటా ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యం నిర్మించిన రతన్ టాటా మహా దార్శనికుడని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఎ.పాట్రిక్ మాట్లాడుతూ రతన్‌టాటా పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అమెరికా నుంచి సందేశం పంపి రతన్‌టాటా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.విజయరాణి, సమన్వయకర్త బాలకిషన్, కామర్స్ హెచ్‌వోడీ మహిత దావాలా, సిటిజన్స్ కౌన్సిల్ చీఫ్ కో-ఆర్డినేటర్ మహ్మద్ అక్తర్‌షరీఫ్, డాక్టర్ శ్రీకలకుమారి, ఫాతిమా, కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



నిమ్స్‌లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ క్యాంటీన్

నిమ్స్‌లో ఇందిరమ్మ క్యాంటీన్

● ప్రారంభించేందుకు ఏర్పాట్లు

నిమ్స్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): పేద రోగులకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించేందుకు నిమ్స్ ఆస్పత్రిలో ఇందిరమ్మ క్యాంటీన్‌ను సిద్ధం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ క్యాంటీన్‌ను నిమ్స్ ఆస్పత్రి ప్రధాన గేటుకు కుడివైపున ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 7గంటల నుంచి 9.30 వరకు చిరుధాన్యాలతో తయారు చేసిన బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం 12 నుంచి 2.30గంటల వరకు భోజనం అందుబాటులో ఉంటుంది. ఈ క్యాంటీన్‌ను త్వరగా ప్రారంభిస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చిన తమకు కొంత ఆర్థిక భారం తప్పుతుందని రోగులు, వారి సహాయకులు అంటున్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

ఎర్రగడ్డ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం అని మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయరాల అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం ఆస్పత్రి నుంచి ఎర్రగడ్డ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక రోగులకు ప్రత్యేక సంరక్షణ అవసరమన్నారు. సంక్షోభాలు, విపత్తులు మానసిక శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగలక్ష్మి, రాజీవ, శృతి అగ్నిహోత్రి, ప్రణవిరెడ్డి, ఉమేష్, వెంకటసుబ్బయ్య, ఫరాన్, నిఖిత, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన



తుకారాంగేట్ చౌరస్తాలో మురుగు నీరు పొంగకుండా డ్రైనేజీ మ్యాన్‌హోల్‌కు పారిశుధ్య సిబ్బందితో మరమ్మతులు చేయిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క మధు, జలమండలి ఏఈ స్రవంతి, సూపర్‌వైజర్ శ్రీకాంత్
- అడ్డగుట్ట, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి)

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

బోరబండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ సైతం కాలనీకి చెందిన సలీం బిన్ అబ్దుల్లా(58) గత నెల 29న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తరచూ బయటకు వెళ్లి తిరిగి వచ్చే అతడు ఇంటికి రాకపోవడంతో కుమారుడు వజాహత్ బిన్ సలీం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రభుత్వ మానసిక చికిత్సాలయం నుంచి..



రమేశ్

పెద్దపల్లి జిల్లా ముర్మూరు గ్రామానికి చెందిన యడండ్ల రమేశ్(49) 20 ఏళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. గోదావరిఖని మానసిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా పూర్తిగా నయం కాకపోవడంతో భార్య వై.లలిత గత నెల 15న ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో చేర్పించింది. 22న ఆస్పత్రి ప్రాంగణంలోని చెట్టు కింద కూర్చున్న రమేశ్‌ను ఆస్పత్రి లోపలికి రావాలని చెప్పిన భార్యను రాళ్లతో కొట్టి బయటకు వెళ్లిపోయాడు. దీంతో ఆమె బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపకులు

అధ్యాపకుల ప్రమోషన్ల సమస్యను పరిష్కరించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సీఏఎస్ ఇంటర్వ్యూల్లో ప్రమోషన్లు లభించని పలువురు అధ్యాపకులు ఔటా ఆధ్వర్యంలో గురువారం ఓయూ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 48 మంది అధ్యాపకులను సీఏఎస్ ఇంటర్వ్యూల్లో చిన్నచిన్న కారణాలతో రిజెక్టు చేశారని, ఇది యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగించే విషయమని ఆందోళన వ్యక్తం చేశారు. జరిగిన పొరపాట్లను వెంటనే సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఔటా నాయకులు రిజిస్ట్రార్‌ను కోరారు. కార్యక్రమంలో ఔటా అధ్యక్షుడు ప్రొఫెసర్ మనోహర్, జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ సురేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ టి.గంగాధర్, జె.రామచందర్, సురేష్, శ్రీనివాస్ నాయక్, డాక్టర్ నతానియేల్, అరవింద్, రామకృష్ణ, వెంకటేశ్వర్‌రావు. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరమని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. వరల్డ్ మెంటల్ హెల్త్ డేను పురస్కరించుకుని గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో 'మానవతా సంక్షోభాల సమయం మానసిక ఆరోగ్యం వాటాదారులను సమన్వయం చేయడం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రాథమిక విద్యా స్థాయి నుంచే మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల్లో కలిగే ఆందోళనలకు పరిష్కారాలను చూపించొచ్చన్నారు. మానసిక ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ అంశంపై సీనియర్ సైక్రియాట్రిస్ట్ డాక్టర్ ఎం.వి.ఆర్.శర్మ, ఓయూ సైకాలజీ విభాగం హెడ్ డాక్టర్ స్వాతి, డాక్టర్ అనుపమ, డాక్టర్ శ్రీకృష్ణ, టీఏసీపీ ప్యాట్రన్ డాక్టర్ వృశాలి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శిల్పా పన్నాల, సెక్రటరీ అంజన్ కుమార్, గీత, శోభా, అనుప్రియ, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సరోజ్ తదితరులు మాట్లాడారు.

శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

● 8 తులాల బంగారం, రూ.40 వేల నగదు చోరీ



దొంగలు పగల గొట్టిన బీరువా

బోయినపల్లి, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగిన ఘటన బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. డీఐ ఎంఎన్ ఆనంద్ కుమార్, ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతోకట్ట ఉమామహేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఐడీఎల్ కంపెనీ రిటైర్డ్ ఉద్యోగి రామచందర్ విజయలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. వీరు సోమవారం బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి బుధవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి తాళం, ఇంట్లో బీరువా తాళం పగలగొట్టి ఉండటం గమనించారు. వెంటనే బోయినపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఇంట్లో ఉన్న 8 తులాల బంగారం, రూ.40 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రంగంలోకి దింపి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గురువారం ఉదయం సంఘటనా స్థలాన్ని, చుట్టు పక్కల ప్రాంతాలను డీసీపీ రశ్మిత పెరుమాళ్, బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణమూర్తి పరిశీలించారు.